దుమ్ము రేగుతోంది!

గాజువాక - ఆటోనగర్ రోడ్లపై వెళ్లాలంటే వాహన చోదకులు హడలి పోతున్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ నుంచి తప్పించుకోవడానికి ఆటోనగర్ రోడ్లలో రాకపోకలు సాగించే వారు. ఇప్పుడు ఆ రోడ్లన్నీ గోతుల మయంగా మారడంతో పాటు ఇసుకతో నిండిపోయాయి. దుమ్ము, ధూళిరేగడంతో జనం తిరగలేని పరిస్థితి ఏర్పడింది. నియంత్రించాల్సిన అధికారుల జాడ కనిపించడం లేదనే ఆరోపణలున్నాయి. ఫలితంగా ఆ రోడ్లపై వెళ్లేవారు తిరిగి ఇంటికి చేరుకొనేసరికి అవస్థలకు గురవు తున్నారు. దుమ్మువల్ల కళ్ల మంటలు, కళ్ల నొప్పులు, శ్వాసకోస సంబంధిత వ్యాధులకు గురవుతున్నారు. - గాజువాక

- ఇసుకతో నిండిపోయిన ఆటోనగర్ రోడ్లు
- కళ్లు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి
- శ్వాసకోశ వ్యాధులతో ప్రజలు సతమతం



పూర్తిగా దుమ్మురేగుతున్న రోడ్డు



డీ బ్లాక్‌లో ఒక రోడ్డు పరిస్థితి ఇలా



రోడ్డు పక్కన తవ్వేసిన మట్టి కుప్పలు



ఇసుకతో నిండిపోయిన ఆటోనగర్ ప్రధాన రహదారి

గాజువాక ఆటోనగర్‌లోని ఎ, బి, డి, డి ఎక్స్‌టెన్షన్ బ్లాక్‌లలో రోడ్లు ప్రమాదకరంగా మారాయి. గోతులతో అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఇలా రోడ్లను అభివృద్ధి చేయడంతో పారిశ్రామిక వేత్తలు సంతోషించారు. అయితే తక్కువ కాలంలో శిథిలం కావడంతో వాహనాల రాకపోకల సమ ... లో విపరీతంగా దుమ్ము రేగిపోతోంది. దీనివల్ల శ్వాసకోశ వ్యాధులకు గురవు తున్నట్టు పలువురు వాహన చోదకులు ఆవేదన చెందుతున్నారు.

ఒళ్లు హూనం

వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి భారీ వాహనాలు ఇక్కడి పరిశ్రమలకు నిత్యం వస్తుంటాయి. రోడ్లపై గోతుల కారణంగా రాకపోకలకు అవస్థలు పడాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. మరో వైపు ఒళ్లు హూనం అవుతుందని.. వాహనాలు దెబ్బతింటున్నాయని చెబుతున్నారు. పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన రోడ్లకు వెంటనే మరమ్మతులు నిర్వహించి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

తవ్వకాలతో అవస్థలు

ఆటోనగర్‌లో భూగర్భ విద్యుత్ కేబుళ్ల ఏర్పాటు ఇక్కడి రోడ్లకు చేటు తెచ్చిపెట్టింది. భూగర్భ కేబుళ్లను ఏర్పాటు చేయడానికి పనులు మొదలు పెట్టడంతో కొత్తగా నిర్మించిన రోడ్లు సైతం ధ్వంసమయ్యాయని పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు. భూగర్భ కేబుళ్ల పనులు కొనసా..గుతుండటంతో ఇక్కడ రోడ్ల నిర్మాణం కూడా సమస్యాత్మకంగా మారిపోయిందని పేర్కొంటున్నారు. ఆటోనగర్‌లో రోడ్ల నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కొత్త రోడ్ల నిర్మాణం గత శీతాకాలంలోనే చేపడతామని ఇలా ప్రతినిధులు, కమిషనర్ కమిషనర్ ప్రకటనలు చేశారని పారిశ్రామికవేత్తలు పేర్కొంటున్నారు. టెండర్లు కూడా పూర్తి చేయడంతో పనులను చేపట్టి వేసవి నాటికి పనులను పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పుడు వర్షాకాలం వచ్చినా పనులు ఎక్కడి గొంగళి అక్కడే అన్న సామెతను తలపిస్తున్నాయి. ఆటోనగర్‌లో రోడ్ల దుస్థితివల్ల రవాణా, పారిశ్రామిక కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని పారిశ్రామికవర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కొత్త రోడ్లు కూడా చిన్న చిన్న గోతులు, గుళకరాళ్లు తేలిపోయి ఇబ్బందికరంగా మారుతున్నాయి.

క్లుప్తంగా

ఘనంగా లక్ష తులసి పూజ



లక్ష తులసి పూజ చేస్తున్న వేదపండితులు

అగనంపూడి: పవిత్రోత్సవాల్లో భాగంగా 79వ వార్డు అగనంపూడి శాంతినగర్‌లోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం లక్ష తులసి పూజ ఘనంగా జరిపించారు. ఏకాదశి పురస్కరించుకొని పవిత్రాల విసర్జన కార్యక్రమం చేపట్టారు. ఆలయ ధర్మకర్త ఈకే చారి దంపతుల ఆధ్వర్యంలో చేపట్టిన పూజల్లో ఆలయ కమిటీ ప్రతినిధులు, అగనంపూడి పరిసర ప్రాంత భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ధర్మకర్త చారి మాట్లాడుతూ గురువారం స్వామికి పంచామృతాభిషేకం, అలంకరణ నిర్వహించనున్నట్టు తెలిపారు.

ధర్మపాల, పెరియార్ రామస్వామికి నివాళి



పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పెదగంట్యాడ: సామాజిక విప్లవకారుడు పెరియార్ రామస్వామి అని బర్మా ఆంధ్ర బౌద్ధ సంఘం చైర్మన్ బోర వేణుగోపాల్ అన్నారు. బర్మా ఆంధ్ర బౌద్ధ సంఘం, బాలచెరువు ఎస్సీ కాలనీ సేవా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పెరియార్ రామస్వామి, ధర్మపాల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం వారు సమాజ శ్రేయస్సు కోసం చేసిన కృషిని నాయకులు కొనియాడారు.కార్యక్రమంలో ములకలపల్లి చిన్నారావు, కె. అన్నవరం, ముప్పిడి రాజేష్, కె. మనోహర్, బోర సిద్ధార్థ గౌతమ్, టీకేటి పెంటయ్య, గంట్యాడ గురుమూర్తి తదితరులుపాల్గొన్నారు.

సూర్యప్రకాష్ సేవలు ఎనలేనివి



సూర్యప్రకాష్‌కు నివాళులర్పిస్తున్న 85వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పూర్ణ

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు చిత్తా సూర్యప్రకాష్‌కు పలువురు ఘన నివాళులర్పించారు. అగనంపూడి బీసీ కాలనీలో బుధవారం నిర్వహించిన దశదిన కర్మలో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జి.పూర్ణానందశర్మ పాల్గొని సూర్యప్రకాష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భావం నుంచి చిత్తశుద్ధితో పనిచేసిన నాయకుడు సూర్యప్రకాష్ అని కొనియాడారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో బి.సత్యనారాయణ, ఎ.వెంకటరమణ, సీహెచ్. ప్రసాద్, రంజిత్ పాల్గొన్నారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజువాక: శ్రీనగర్, కర్ణవానిపాలెం, స్వతంత్రనగర్ విద్యుత్ ఫీడర్ల పరిధిలో శుక్రవారం జంగిల్‌క్లియరెన్స్, లైన్ల నిర్వహణ పనులు నిర్వహించనున్నట్టు ఏపీఈపీడీసీఎల్ జోన్-2 ఈఈ బి.కె.నాయుడు తెలిపారు. ఈ కారణంగా శ్రీనగర్, సుందరయ్య కాలనీ, గురునాధరావు కాలనీ, కర్ణవానిపాలెం, సర్దార్ నెస్ట్ ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

గర్భిణులకు ప్రొటీన్ పౌడర్ అందజేత



గర్భిణులకు ప్రొటీన్ పౌడర్ అందిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

అగనంపూడి: అగనంపూడి ఏరియా ఆస్పత్రిలో గర్భిణులకు రోటరీ క్లబ్ విశాఖ సౌత్ ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా ప్రొటీన్ పౌడర్ అందించారు. క్లబ్ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కొండపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వి.కిశోర్‌కుమార్ సౌజన్యంతో వీటిని పంపిణీ చేశారు. శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యంగా ఉంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపీకృష్ణ, క్లబ్ ప్రతినిధులు నిర్మల్ దుగల్, పరుచూరి ప్రభాకర్, శేషగిరిరావు, చీకటి సత్యనారాయణ, వి.దేవి, కిరణ్‌కుమార్, పల్లా నూకరాజు, బి.కొండలరావు, వెంకన్న చౌదరి పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌తో బిల్లుల ఆదా



సోలార్ కోసం డిపాజిట్ చెల్లిస్తున్న వినియోగదారులు

గాజువాక: గృహ విద్యుత్ వినియోగదారులు సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వివిధ ప్రయోజనాలు పొందవచ్చని ఈపీడీసీఎల్ జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.కె.నాయుడు అన్నారు. డ్రైవర్స్ కాలనీలో బుధవారం సోలార్ విద్యుత్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సోలార్ పవర్‌ను ఏర్పాటు చేసుకోదలచిన వినియోగదారులకు ప్రభుత్వం రూ.78 వేలు సబ్సిడీ ఇస్తుందని చెప్పారు. సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవడం వల్ల వినియోగదారుల విద్యుత్ బిల్లు చెల్లించాల్సిన అవసరం ఉండదని, మిగులు విద్యుత్ ఉంటే ప్రభుత్వమే తీసుకొని నగదు చెల్లిస్తుందని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా సోలార్ రూఫ్‌టాప్‌ను నిర్మించుకుంటే విద్యుత్ బిల్లు పూర్తిగా ఆదా అవుతుందన్నారు. కాగా సోలార్ కనెక్షన్ల కోసం 42 మంది నమోదు చేసుకున్నట్టు ఏఈ రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



మందులు రాస్తున్న వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్

పెదగంట్యాడ: మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని గంగవరం యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్ తెలిపారు. అక్టోబర్-2 వరకూ నిర్వహించనున్న స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబాలు బాగుంటాయన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

దుర్గాదేవి ఉత్సవాలకు రాట మహోత్సవం



రాటను ప్రతిష్ఠిస్తున్న కర్ణవానిపాలెం గ్రామస్తులు

గాజువాక: శరన్నవరాత్రి ఉత్సవాలకు పాతకర్ణవానిపాలెం గ్రామ మహిళా కమిటీ ఆధ్వర్యంలో రాట మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. రామాలయం ఎదురుగా ఉన్న సామాజిక భవనం వద్ద స్థానిక నాయకుడు కరణం కనకారావు, వరలక్ష్మి దంపతులు తొలిపూజ చేసి రాటప్రతిష్ఠించారు. ఈనెల 22 నుంచి వచ్చేనెల 4వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని వారు తెలిపారు. గ్రామంలో మహిళలంతా కమిటీగా ఏర్పడి తొలిసారిగా ఇక్కడ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు సిరసపల్లి అప్పారావు, కరణంరెడ్డి జ్యోతి, వరలక్ష్మి, శంకరమ్మ, బాబూరావు, కరణం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం



రిటైర్డ్ ఉద్యోగులను సత్కరిస్తున్న స్టీల్‌ప్లాంట్ బ్లాస్ ఫర్నేస్ డిపార్ట్‌మెంట్ సభ్యులు

పెదగంట్యాడ: విశాఖ ఉక్కులో సుదీర్ఘకాలం పనిచేసి రిటైర్ అయిన అండిబోయిన అప్పారావు, మాటూరి అప్పలనాయుడు, దాసరి ఎల్లాజీరావుల శేష జీవితం హాయిగా సాగాలని బ్లాస్ట్ ఫర్నేస్ బీగ్రేడ్ ఎలక్ట్రికల్ హెచ్‌వోడీ శ్రీవాత్సవ, డీజీఎంలు బీఆర్ లెంక హర్భజన్ సింగ్, పీకే గుప్తా అన్నారు. ఫర్నేస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందిన అండిబోయిన అప్పారావు, మాటూరి అప్పలనాయుడు, దాసరి ఎల్లాజీరావు దంపతులను వినాయకనగర్‌లో హైకోర్టు న్యాయవాది అండిబోయిన లక్ష్మి నివాసం వద్ద బుధవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏజీఎం విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, కేపీ రాజు, టి. అప్పారావు, నెల్లి రాజు,మల్లుల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం

పెదగంట్యాడ: నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు సహకారం అందించడం అభినందనీయమని ఆ పాఠశాల హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్ అన్నారు. స్థానిక నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుకుని ప్రస్తుతం తల్లిదండ్రులుగా ఉన్న వారితో పాటు పూర్వ విద్యార్థులు నిధులు సమకూర్చి పాఠశాల అభివృద్ధిలో భాగమవుతున్నారని చెప్పారు. నాలుగేళ్లుగా పాఠశాల సాధించిన విజయాలను వివరించారు. విద్యార్థులను అన్ని రంగాల్లో సత్తా చాటేలా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల బృందం సేవలను పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ పుష్పాంజలి, వైఎస్ చైర్మన్ శివ ప్రసాద్ కొనియాడారు. పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం, పదో తరగతి విద్యార్థులకు అదనంగా స్టడీ మెటీరియల్ అందించేందుకు తల్లిదండ్రుల నుంచి రూ.1000 వరకూ నిధులు సేకరించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో ఫ్లోరింగ్, అసంపూర్ణంగా ఉన్న పరిస్థితి నుంచి ఉన్నతంగా మార్చుకుంటామని, దానికి నిధులను తల్లిదండ్రులు కేటాయిస్తామని తీర్మానం చేశారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రాజ్‌కుమార్, పలకా మాధవి, నరసింహం, ధనలక్ష్మి, శివ, బాబ్జీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



విశ్వకర్మకు పూజలు చేస్తున్న కోమటి శ్రీనివాసరావు తదితరులు



కణితి విశ్వబ్రాహ్మణ వీధిలో..



గోవిందమాంబ సమేత వీర బ్రహ్మేంద్ర ఆలయంలో పూజలు

కూర్మన్నపాలెం: విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం గాజువాక నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు.

- 87వ వార్డు విశ్వబ్రాహ్మణ వీధిలో జరిగిన జయంతి ఉత్సవాలకు వైఎస్సార్‌సీపీ నాయకుడు కోమటి శ్రీనివాసరావు హాజరై విశ్వకర్మ చిత్రపటం వద్ద పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వాన్ని సృష్టించిన దేవుడు విశ్వకర్మభగవానుడని కొనియాడారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సేవాసంఘం నాయకులు సామోజునాగేశ్వరరావు, కణితి నాగేశ్వరరావు, బ్రహ్మాజీ శ్రీనివాస్, విశ్వనాథ్, కోమటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.
- కమ్యూనిటీ హాల్లో విశ్వకర్మకు విశేషపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో 87వ వార్డు నాయకులు ప్రగడశ్రీను, బొడ్డ గోవింద్, దానప్పలు, దామోదర్, వెంకటరమణ, గోవిందరాజులు పాల్గొన్నారు.

నెల్లిముక్కులో..

పెదగంట్యాడ: జీవీఎంసీ 75వ వార్డు పరిధిలోని నెల్లిముక్కు రామాలయం పక్కనున్న గోవిందమాంబ సమేత వీర బ్రహ్మేంద్ర, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో విశ్వకర్మ పూజలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, పులి రమణారెడ్డి, దొమ్మేటి అప్పారావు, ఎస్. శ్రీనివాస్, ఎం. శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరంలో..

ఉక్కునగరం: ఆదిశిల్పి విశ్వకర్మ జయంతిని బుధవారం ఉక్కునగరంలో ఘనంగా నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ ఏరియా విశ్వకర్మ భక్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెక్టార్-5 మరిడిమాంబ ఆలయం సమీపంలో శాస్త్రోక్తంగా హోమాలు చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడాలని పూజలు చేశారు. స్టీల్‌ప్లాంట్ మెడికల్ జనరల్ మేనేజర్ డాక్టర్ సారంగి హాజరై పతాకావిష్కరణ చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్న సమారాధనలో సుమారు 4 వేలమంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు డి. ఆదినారాయణ, నీరుకొండ రామచంద్రరావు, పూజా కమిటీ కన్వీనర్ సుగంధం నాగమల్లేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు ముసినాడ శ్రీనివాస్, అధ్యక్షుడు ఎస్. శ్రీనివాసన్, కార్యదర్శి ఎం. భాస్కర్, కోశాధికారి జి. మధతో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

- రైల్వే ఉద్యోగుల ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్‌లోని రైల్వే ఆర్‌హెచ్ సిక్‌లైన్‌లో విశ్వకర్మ పూజలు చేశారు. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విశ్వకర్మను దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం విశ్వకర్మ అనుపు కార్యక్రమం సందడిగా జరిగింది.

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పెదమడకలోని పైడిమాంబ ఆలయం ఆవరణలో బొర్రమాంబ, పైడిమాంబ అగనంపూడి ప్రాంత విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ పూజ నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు సందక నరసింగరావు మాట్లాడుతూ ఆదిమ వాస్తు గ్రంథం విశ్వకర్మ రచించిందేనన్నారు. చేతివృత్తులకు ఆరాధ్య దైవం విశ్వకర్మ అని చెప్పారు. కార్యక్రమంలో ఇల్లపు ప్రసాద్, బలిరెడ్డి సత్యనారాయణ, చందు, బి.సత్యనారాయణ, కె.కన్నబాబు, ఎ.చిన్నారావు, జె.రవి, కె.శివ, ప్రసాద్ పాల్గొన్నారు.



ఉక్కునగరంలో విశ్వకర్మ జయంతి ఉత్సవంలో పాల్గొన్న స్టీల్‌ప్లాంట్ జీఎం సారంగి తదితరులు



స్టీల్‌ప్లాంట్ రైల్వే యార్డ్‌లో విశ్వకర్మ పూజలు



అగనంపూడిలో పూజలు చేస్తున్న నాయకులు

స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు జీతం చెల్లింపు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఎట్టకేలకు బుధవారం ఉద్యోగులకు జీతం చెల్లించింది. ఈ నెల కూడా 75 శాతం చెల్లించడంతో ఉద్యోగులకు కొంతమేర ఉపశమనం కలిగింది. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం గతేడాది సెప్టెంబర్ నుంచి పూర్తి జీతం చెల్లించకుండా 50 శాతం, 35 శాతం, 75 శాతం ఇలా ఒక్కో నెల ఒకలా జీతాలు చెల్లిస్తూ వస్తోంది.ఈ నెల జీతాల చెల్లింపులో జాప్యం జరగడంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈఎంఐలు సకాలంలో చెల్లించలేక పోవడంతో డిఫాల్టర్లుగా మారారు. జీతాల అంశంపై కార్మిక సంఘాలు ధర్నాలు కూడా చేశాయి. ఎట్టకేలకు జీతాలు రావడంతో కొంత ఊరట చెందారు.

విస్తృతంగా సేవా కార్యక్రమాలు



మందులు అందిస్తున్న డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్, కరణంరెడ్డి

గాజువాక: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ గాజువాక నాయకులు సేవా పక్షోత్సవాలను బుధవారం ప్రారంభించారు. ఆ పార్టీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో పాతగాజువాకలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ ప్రారంభించారు. మెడికవర్, ఎం.కె.డెంటల్ కేర్ వైద్యులు తులసీ, మోనికా, రవికుమార్ రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, గంధం వెంకటరావు, గూటూరు శంకరరావు, బాటా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

- ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ కోఆర్డినేటర్ దీనంకొండ కృష్ణంరాజు 70వ వార్డులోని పారిశుధ్య కార్మికులను సత్కరించి పాలు, గుడ్లు, పాదరక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దీనంకొండ పావని, లక్కరాజు సోంబాబు, ఎం.వి.సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను స్థానిక భవిత కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, న్యూపోర్టు క్రైం ఎస్ఐ అప్పలరాజు, బీజేపీ నాయకులు జీలకర్ర రమణ, జీలకర్ర భువనేశ్వరి, భారతి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ సమస్యలపై వినతి



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని స్టీల్ బీఎంఎస్ నాయకులు బుధవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులకు ప్రతీ నెలా పూర్తి జీతం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో స్టీల్ ఫెడరేషన్ నాయకులు కొమ్మినేని శ్రీనివాసరావు, స్టీల్ బీఎంఎస్ అధ్యక్షుడు ఎం. రామస్వామి, ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రమణ, గౌరవాధ్యక్షుడు ఓ. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.